

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

గురువారం 11, సెప్టెంబర్ 2025 పేజీలు - 8

## చాకలి ఐలమ్మకు నివాళులర్పించిన జిల్లా కలెక్టర్



భువనగిరి, మేజర్‌న్యూస్ : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం అని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని.. వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశం మందిరంలో వర్ధంతి కార్యక్రమం లో కలెక్టర్ హనుమంత రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డితో కలిసి వివిధ శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన చాకలి ఐలమ్మ సేవలు మరువలేనివి అని అన్నారు. తొలి భూ పోరాటానికి మిగతా 3లో

## ఈనెల 15న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రాక

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ జిల్లా బ్యూరో**

ఈనెల 15న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ నల్గొండలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ నాల్గవ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కానున్న దృష్ట్యా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు. బుధవారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయాన్ని సందర్శించి రాష్ట్ర గవర్నర్ పాల్గొననున్న స్నాతకోత్సవ వేదికను పరిశీలించారు. అనంతరం ఆర్ట్స్ కాలేజీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ రాక సందర్భంగా ఆయా శాఖల అధికారులు వారి బాధ్యతలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని చెప్పారు. గవర్నర్ రాకను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకంగా అధికారులతో ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి ఏర్పాట్లు, ఇతర అంశాలను అందులో పర్యవేక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. 15న ఎలాంటి విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను, మెడికల్ టీం, 108,104, ప్రత్యేక డాక్టర్ల బృందం ఏర్పాటు చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని, అలాగే డయాస్ ఇతర ఏర్పాట్లు ఆర్అండ్‌బి అధికారులు చూడాలని, తాగునీరు, శానిటేషన్, ఫాగింగ్ వంటివి చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ రాక సందర్భంగా ముందు నుండే ఎం జి యూనివర్సిటీ లో పూర్తిస్థాయిలో భద్రత ఏర్పాటు చేస్తామని, తనిఖీలు ఉంటాయని, గుర్తింపు కార్డులు ఉన్నవారిని మాత్రమే ఆ రోజు లోపలికి అనుమతించడం జరుగుతుందని, గేటు వద్ద తనిఖీ కోసం యూనివర్సిటీ తరఫున నలుగురు బృందం సభ్యులు ఏర్పాటు చేయాలని వైస్ ఛాన్స్‌లను కోరారు. రాష్ట్ర గవర్నర్ కార్యక్రమానికి హాజరయ్యే అందరి పేర్ల జాబితాను ముందే సమర్పించాలని ఆయన కోరారు. అంతకు ముందు యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ఖాజా అల్లా హుస్సేన్ మాట్లాడుతూ ఈనెల 15 న మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నాల్గవ స్నాతకోత్సవంలో భాగంగా ఉదయమే స్పెషల్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రాథమిక సమాచారం మేరకు ఉదయం 11 గంటలకు రాష్ట్ర గవర్నర్ వస్తారని, తర్వాత కాన్వకేషన్‌లో పాల్గొంటారని, ఈ సందర్భంగా 22 మంది పిహెచ్‌డి సాధించిన విద్యార్థులు, 57 మంది గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులకు మెడల్స్ ప్రధానం ఉంటుందని, అనంతరం గవర్నర్ ప్రసంగం ఉంటాయని, ఒంటిగంటకు కార్యక్రమాల అనంతరం గవర్నర్ తిరిగి వెళ్తారని, రాష్ట్ర గవర్నర్ కార్యక్రమాలను సవ్యంగా నిర్వహించేందుకు గాను యూనివర్సిటీలో సుమారు 12 కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎం జి యూనివర్సిటీ రిజిస్ట్రార్ అల్వాల రవి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, మిగతా 3లో

## ఇందిరమ్మ గృహప్రవేశం

### - బూరుగుపల్లిలో తొలి ఇంటిని ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల

### - లబ్ధిదారు కుటుంబానికి పట్టు వస్త్రాలు, పొట్టేలు బహుకరణ





రాజపేట, మేజర్‌న్యూస్ : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకంలో భాగంగా రాజపేట మండలం బూరుగుపల్లి గ్రామంలో తొలి ఇంటిని అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి బుధవారం ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు. గ్రామానికి చెందిన లబ్ధిదారు సుంకరి అనసూర్య, గోపాల్ కు ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసింది. ఇందుకు సంబంధించి విడతల వారిగా డబ్బులు మంజూరవడంతో ఇంటి నిర్మాణం పూర్తి చేశారు. బూరుగుపల్లి గ్రామంలో తొలి ఇంటిని పూర్తిచేసిన అనసూర్య, గోపాల్ దంపతులకు నూతన పట్టు వస్త్రాలు అందజేసి, గొర్రె పొట్టేలును బహుకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని, మొదటి విడతలో నియోజకవర్గానికి 3500 ఇల్లు మంజూరవ్వగా ఇల్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయన్నారు. లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురవకుండా విడతలవారీగా వారి ఖాతాల్లో డబ్బులు జమ చేస్తుందని తెలిపారు. గత పది సంవత్సరాలుగా గత ప్రభుత్వం నిరుపేదలని విస్మరించిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రతి పేద కుటుంబాన్ని ఉన్నత స్థాయిలో ఉంచాలని లక్ష్యంతో ఈ గొప్ప కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సేల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాపోలు లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు విట్టల్ నాయక్, బాలరాజు బాలరాజు,యూత్ కాంగ్రెస్ నాయకులు ఇంజ నరేష్, బల్ల మహేష్, కేదారి గౌడ్, బల్ద శ్రీకాంత్,గ్రామ శాఖ అధ్యక్షుడు చెన్నయ్య,యాకూబ్ రెడ్డి, వెంకటేష్,ఐరేని నవీన్,బసవరాజ్ గౌడ్ మరియు ఎంపీడీవో నాగవేణి, తహసిల్దార్ అనిత, సీఐ శంకర్ గౌడ్ ఎంపీఓ కిషన్, హౌసింగ్ ఏఈ , పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య విలేకరులు కావలెను

నల్గొండ జిల్లాలోని నల్గొండ టౌన్, నల్గొండ రూరల్, నల్గొండ అర్బన్, తిప్పర్తి, మిర్యాలగూడ, డివిజన్, మాడుగులపల్లి, వేములపల్లి, దేవరకొండ రూరల్, డిండి, గుడిపల్లి, నకిరేకల్, కట్టంగూర్, శాలిగౌరారం, కేతేపల్లి.

సూర్యాపేట జిల్లాలోని సూర్యాపేట బ్యూరో, సూర్యాపేట స్టాఫర్, సూర్యాపేట టౌన్, ఆత్మకూరు (ఎస్), అనంతగిరి, చిలుకూరు, మోతె, మఠంపల్లి, పాలకీడు, మద్దిరాల.

యాదాద్రిభువనగిరి జిల్లాలోని భువనగిరి బ్యూరో, భువనగిరి ఆర్.సి., భువనగిరి టౌన్, భువనగిరి రూరల్, చౌటుప్పల్ రూరల్, ఆలేరు. విలేకరులుగా పని చేయడానికి ఆసక్తి ఉన్న వారు ఈ దిగువన ఉన్న ఫోన్ నెంబర్‌కు సంప్రదించగలరు.

సంప్రదించవలసిన నెంబరు

దోసపాటి సత్యనారాయణ

ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో - 9440137060

# వికలాంగులను సమాజాన్ని చిన్నచూపు చూస్తున్నారు



మునగాల, మేజర్‌న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించేందుకు ముందుకు రాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై యుద్ధం చేసేందుకు మునగాల మండల శ్రేణులు సిద్ధం కావాలని, భారత వికలాంగుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించేంతవరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై రాజీలేని పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఏఐసీసీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా తెలంగాణ రాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించేందుకు ముందుకు రాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై యుద్ధం చేసేందుకు మునగాల మండల శ్రేణులు సిద్ధం కావాలని భారత వికలాంగుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా మునగాల మండలం కలకోవలో నిర్వహించిన మునగాల మండలం ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల సమయాల్లో వికలాంగులకు తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తామని తమ పార్టీ అధికారంలోకి వచ్చిన నెల నుంచే వికలాంగులకు ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న 4016 రూపాయల పింఛను 6000కు పెంచుతామని ఆర్టీసీ బస్సుల్లో వికలాంగులకు 100% ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా గుర్తించి ప్రత్యేక అధికారులను నియమిస్తామని హామీలు ఇచ్చి వికలాంగుల ఓట్లను వేయించుకొని వికలాంగుల ఓట్లతో రాష్ట్ర ముఖ్యమంత్రిగా గద్దెనెక్కి ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీనీ నెరవేర్చకుండా వికలాంగుల సమాజాన్ని చిన్నచూపు చూస్తున్న తీరు బాధాకరమని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో భాగంగా స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించేందుకు ముందుకు వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తాము అభినందిస్తున్నామని కానీ స్వతంత్ర భారతవనిలో ఏండ్ల తరబడి రాజ్యాధికారానికి దూరమై దుర్భర జీవితాలు గడుపుతున్న వికలాంగులకు ఏఐసీసీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా తెలంగాణ స్థానిక సంస్థలు ఎన్నికలు రిజర్వేషన్ కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు ముందుకు రావడం లేదో తెలంగాణ వికలాంగుల సమాజానికి సమాధానం చెప్పాలని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పీఠంలో కూర్చోవడానికి ఆయన పార్టీ అధికారంలోకి రావడానికి కారణమైన వికలాంగుల విషయంలో ఆయన ప్రస్తుతం ప్రవర్తిస్తున్న తీరును వెంటనే మార్చుకొని అసెంబ్లీ నీ ప్రత్యేకంగా సమావేశపరచి స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించేలా చట్టం చేయడంతో పాటు అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చేల కృషి చేయాలని లేకుంటే అసెంబ్లీ ఎన్నికల హామీలు నెరవేర్చెంతవరకు స్థానిక సంస్థల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించేంతవరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని వెల్లడించారు, సంఘం జిల్లా అధ్యక్షులు గోగుల శేఖర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన, ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు సంఘం మునగాల మండల అధ్యక్షులు గోపిరెడ్డి మదన్ మోహన్ రెడ్డి సంఘం నాయకులు ఆరూరి బాబు బండారు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్స్ మెడికల్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం

వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో గుండాల శ్రీకాంత్ నూతనంగా ఏర్పాటు చేసిన ప్రిన్స్ మెడికల్ స్టోర్ ను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి బుధవారం ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజలు అనుభవం కలిగిన ఈ మెడికల్ స్టోర్ లో అన్ని రకాల మందులు సరసమైన ధరలో దొరుకుతాయని ఈ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య బీమానాయక్ కాంగ్రెస్ పార్టీ పట్టణ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి కంకల కిష్టయ్య మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు మాజీ వైస్ ఎంపీపీ కుంభం వెంకటపాపిరెడ్డి మండల నాయకులు బద్దం సంజీవరెడ్డి పలుసం సతీష్ బత్తిని సహదేవ్ కాసుల వెంకన్న కొండూరు సాయి గుండాల సత్యనారాయణ వెంకటేశం లావణ్య సాయిరాం నరసింహ శ్రీనివాస్ దానయ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గస్థాయి స్కూల్ ఫెడరేషన్ ఆటలు ప్రారంభం




హుజూర్‌నగర్ టౌన్, మేజర్‌న్యూస్ : నియోజకవర్గ స్థాయి స్కూల్ ఫెడరేషన్ ఆటలు బుధవారం పట్టణంలోని ఎన్నెస్పీ క్యాంపు ఉన్నత పాఠశాలలో ప్రారంభం అయ్యాయి. కాగా ఆటల పోటీలను ఎంఈవో సైదానాయక్, కాంప్లెక్స్ హెచ్ఎం బీరెల్లి శ్రీనివాస్‌రెడ్డి, గెజిటెడ్ హెచ్ఎం పెనుగొండ శ్రీనివాస్ ప్రారంభించారు. బాలికల అండర్ -14 అండర్ -17 విభాగాల నందు కబడ్డీ,ఖోఖో పోటీలు ముగియగా, పోటీలలో ఎంపిక కాబడిన విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగే పాల్గొనాల్సి ఉంది. ఖోఖో పోటీలలో విజేతలుగా అండర్ -14 విభాగంలో ప్రథమస్థానం హుజూర్‌నగర్,ద్వితీయ చింతలపాలెం, అండర్ -17 విభాగంలో ప్రథమ స్థానం గరిడేపల్లి,ద్వితీయ చింతలపాలెం, కబడ్డీ పోటీలలో అండర్ -14 విభాగంలో ప్రథమస్థానం మఠంపల్లి, ద్వితీయ స్థానం హుజూర్‌నగర్, అండర్ 17 విభాగంలో ప్రథమస్థానం గరిడేపల్లి, ద్వితీయ స్థానం మేళ్లచెర్వు జట్లు గెలుచుకున్నాయి.

# డైమండ్ నేత్రనిధికి నేత్రాల దానం




హుజూర్‌నగర్ టౌన్, మేజర్‌న్యూస్ : పట్టణానికి చెందిన ప్రముఖ రైస్‌మిల్లర్ గెల్లి అప్పారావు మృతి చెందడం జరిగింది. కాగా వారి కుమారుడైన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి దంపతులు వాసవి, వాసవివనితా క్లబ్ లెజెంట్ వారి సమక్షంలో మిర్యాలగూడకు చెందిన డైమండ్ నేత్రనిది డాక్టర్ రమేష్‌కు నేత్రదానం చేయడం జరిగిందిన. కార్యక్రమంలో కరపాల పాపారావు, వీరవల్లి వెంకటేశ్వర్లు, ఉప్పల వెంకటేశ్వర్లు, పోలిశెట్టి ఝాన్సీరాణివెంకటేశ్వర్లు, ఉప్పల రామ్‌నరేష్, ఊరె వెంకయ్య, ఓరుగంటి నాగేశ్వరరావు, కాలంగి చిననరసరావు,గెల్లి రంగారావు, విద్యాసాగర్, బోనాల సాగర్, మట్టపల్లి వెంకటనారాయణ, కొత్త శ్రీనివాసరావు, బూరుగు శ్రీనివాసరావు, పెండ్యాల నాని, నర్సింహారావు,తీన్నరు మల్లిఖార్జున్‌రావు, నూనె యాదగిరి పాల్గొన్నారు.

### అంతర్ జిల్లా కబడ్డీ పోటీలలో

# కెఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మొదటి బహుమతి

కోదాడ, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఈనెల 8, 9 తేదీలలో నిర్వహించిన అంతర్ జిల్లా కళాశాలల కబడ్డీ పోటీలో కె ఆర్ ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల డిగ్రీ విద్యార్థులు మొదటి బహుమతిని సాధించారు. మొత్తం 18 జట్లు పాల్గొన్న ఈ కబడ్డీ పోటీలో కె ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఫైనల్లో ఎన్జీ అటానమస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల జట్టుపై విజయం సాధించి మొదటి బహుమతి కైవసం చేసుకున్నారు. కబడ్డీలో మొదటి బహుమతి సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హదస రాణి బుధ వారం కళాశాలలో అభి నందించి శుభాకాం క్షలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పి.ఫ్రాన్సిస్, అధ్యాపకుడు ఎస్.ఎం.రఫీ, కబడ్డీ కోచ్ నామా నరసిం హారావు పాల్గొ న్నారు.

# వర్టూరులో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మార్నింగ్ వాక్...

### ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ...

### ప్రజల సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే



మోటకొండూరు, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని వర్టూరు గ్రామంలో మంగళవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బుధవారం ఉదయం గ్రామంలో మార్నింగ్ వాక్ పేరుతో పర్యటించారు. ఉదయాన్నే లేచి గ్రామానికి సమీపంలోని పచ్చటి పొలాల మధ్య మార్నింగ్ వాక్ చేస్తూ, గ్రామానికి చెందిన బావిబోరు వద్ద స్నానం చేశారు.

**ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే...**

తదనంతరం గ్రామంలోని దళితవాడలో సుమారు 25 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణీ చేసి, వారి ఇండ్ల ముందు ముగ్గులు పోసి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను మరింతగా అందిస్తామని, ప్రజల సమస్యలను నేరుగా విని పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు, లబ్ధిదారులు హాజరు కాగా వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన వెంట ఉన్నారు.

# మోటకొండూర్‌లో డిఈఓ పర్యటన



మోటకొండూరు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని జడ్‌పి హైస్కూల్‌ను జిల్లా విద్యాశాఖాధికారి కె సత్యనారాయణ బుధవారం సందర్శించారు. తరగతి గదులను పరిశీలించి ఉపాధ్యాయుల బోధన, విద్యార్థుల ప్రతిస్పందన పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. జీవశాస్త్రం బోధనలో ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయుడు ఎం గోవర్ధన్‌ను ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం కృషిని ప్రశంసిస్తూ, విద్యార్థుల సంఖ్య పెరగడానికి కృషి చేయాలని సూచించారు.

# ఎల్ఓసి అందజేసిన గడ్డం పశుపతి

నార్కెట్‌పల్లి, మేజర్‌న్యూస్ : అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న నార్కెట్‌పల్లి మండలం ఏపి లింగోటం గ్రామానికి చెందిన షేక్ నన్నాబికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి (ఎల్ఓసి) ద్వారా మంజూరైన రూ.2లక్షల 50వేల చెక్కును బుధవారం కుటుంబ సభ్యులకు చెరువుగట్టు మాజీ ధర్మకర్త గడ్డం పశుపతి అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ యువ నాయకుడు కొరివి శివరాం, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకు నాగరాజు, సీనియర్ నాయకులు బైరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, యువ నాయకులు తండ సైదులు, ఓరుగంటి శివశంకర్, మేడబోయిన కళ్యాణ్‌రాజు, బిల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

## భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల స్థాయి అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండలానికి చెందిన వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి అధికారులతో మాట్లాడారు మండలంలోని పలు పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలను గ్రామ కార్యదర్శులను అడిగి తెలుసుకొని అతి త్వరలో సమస్యలను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను త్వరగా ఇండ్లు పూర్తి చేసుకునేలా అధికారులకు సూచించారు ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి జలంధర్ రెడ్డి ఎమ్మార్వో బి దశరథ నాయక్ ఎంపీఓ కేదార్ ఈశ్వర్ స్పెషల్ ఆఫీసర్లు. గ్రామపంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఐలమ్మ 40వ వర్ధంతి



హాలియా, మేజర్‌న్యూస్ : ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా హాలియా బస్టాండ్ అమరవీరుల స్థూపం దగ్గర చిత్రపటానికి పూలమాలతో ఘన నివాళులర్పించడం జరిగింది. ఐలమ్మ రజక సేవా సంఘం హాలియా అనుముల మండలం ఈ కార్యక్రమంలో ఎడారి నరేష్ నియోజకవర్గ అధ్యక్షులు, మండల ప్రధాన కార్యదర్శి వట్టికోటి శ్రీను పట్టణ అధ్యక్షులు, జూపల్లి కృష్ణ మండల యూత్ అధ్యక్షులు జూపల్లి కోటేష్ పట్టణ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నల్గొండ సుధాకర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పొదిల శ్రీనివాస్, సురభి రాంబాబు, చేగొండి కృష్ణ, జూపల్లి సతీష్ యూత్ అధ్యక్షులు, అనుముల మహేష్ లాండ్రీ షాప్ అసోసియేషన్ అధ్యక్షులు, అనుముల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న వందరోజుల ప్రణాళిక కార్యక్రమం

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః మున్సిపాలిటి పరిధిలో చేపడుతున్న వందరోజుల ప్రణాళిక కార్యక్రమం బుధవారం వందవరోజుకు చేరుకుంది. మున్సిపాలిటి పరిధిలోని 2,9 వార్డులలో తడిపొడి చెత్తపై మున్సిపల్ కమిషనర్ అశోక్‌రెడ్డి ప్రజలకు అవగాహన కల్పించి, ఇంటిలో కంపోస్టు ఎరువు తయారీపై, డెంగ్యూ, మలేరియా వ్యాధులపై అవగాహన ర్యాలీ తీశారు.కార్యక్రమంలో ఆర్వో శ్రీనివాసరావు, కార్యాల యం, వార్డు అధికారులు, సిబ్బంది, మెప్మా ఆర్పీలు, ఎస్‌హెచ్‌జీ సభ్యులు పాల్గొన్నారు.



# పిఎసిఎస్ ఆఫిషయల్ పర్సన్ ఇంచార్జ్‌గా కె.సురేష్ నియామకం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః ప్రాథమిక వ్యవసాయ సహకార పరపత సంఘం చౌటుప్పల్‌కి రామన్నపేట అసిస్టెంట్ రిజిస్టర్ కె.సురేష్ నియమితులైనట్లు జిల్లా సహకార అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. పిఎసిఎస్ ఆఫిషయల్ పర్సన్ ఇంచార్జ్‌గా కె.సురేష్ నియామకం అయినట్లు పిఎసిఎస్ కార్యదర్శి రమేష్ తెలిపారు.

# వర్కింగ్ జర్నలిస్టులందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని యూనియన్లకతీతంగా నిరసన



తుంగతుర్తి మేజర్ న్యూస్ ః వర్కింగ్ జర్నలిస్టులందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని అన్ని యూనియన్ల ఆధ్వర్యంలో తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా టిఎస్‌జెఏ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి మాట్లాడుతూ రెండు దశాబ్దాల పైబడి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య ఎటువంటి వేతనములను తీసుకోకుండా ఉచితంగా సేవ చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులను ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వాలు జర్నలిస్టుల సేవలను వాడుకోని అక్రిడేషన్లను, హెల్త్ కార్డులను, ఇండ్ల స్థలాలను, కేజీ నుండి వరకు జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత మరిచిపోవడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జర్నలిస్టుల సేవలను గుర్తించి జర్నలిస్టుల ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లును ఇవ్వాలని కోరారు. లేని పక్షంలో తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ప్రారంభించిన ఈ ఉద్యమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగిస్తామని అన్నారు. ఈ విషయాన్ని కలెక్టర్‌కు మరియు స్థానిక ఎమ్మెల్యేకు చేరవేయాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ దయానంద్‌కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని యూనియన్లకు సంబంధించిన జర్నలిస్టులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలి

## గుడిపాటి సైదులు



తుంగతుర్తి మేజర్ న్యూస్ ః జీవనోపాధికి ఉద్యోగం ఒక్కటే మార్గం కాదని స్వయం ఉపాధితో రాణించవచ్చని ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మెన్ గుడిపాటి సైదులు అన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలో సుంకరి లింగయ్య నూతనంగా ఏర్పాటు చేసుకున్న హెల్త్ ప్లస్ రక్త పరీక్ష కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గుడిపాటి సైదులు మాట్లాడుతూ ఉద్యోగాల కోసం ప్రయత్నాలు చేస్తూనే యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంత యువతీ యువకుల్లో సృజనాత్మకతకు కొదువలేదని తెలిపారు. స్వయం ఉపాధి రంగంలో ప్రభుత్వం అందజేస్తున్న ప్రత్యేక పథకాలు, రాయితీ స్కీంలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపిల సంఘం మండల అధ్యక్షుడు పప్పుల వెంకన్న, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, ఉపేందర్, కటకం సూరయ్య పాల్గొన్నారు.

# సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మకు నివాళులర్పించిన జిల్లా కలెక్టర్

(మొదటిపేజీ తరువాయి)

నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి అని కొనియాడారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని, ఆమె ఆశయాల సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఆమె ధీర చరిత్ర ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొంది ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమం లో చౌటుప్పల్ రెవెన్యూ డివిజనల్ అధికారి శేఖర్ రెడ్డి, వెనుకబడిన తరగతుల జిల్లా అధికారి సాహితీ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి,వివిధ కుల సంఘాల నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 15న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రాక

(మొదటిపేజీ తరువాయి)

డిసిహెచ్‌ఎస్ మాతృనాయక్, ఎలక్ట్రిసిటీ డి ఈ నదీం అహ్మద్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ శివశంకర్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఆర్డిఓ అశోక్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మిషన్ భగీరథ అధికారులు, ఈ సమావేశానికి హాజరయ్యారు.

# భార్గవ్‌కు మాతృ వియోగం

## – మల్లీశ్వరమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళి అర్పించిన సిద్దార్థ

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ మున్సిపల్ మాజీ చైర్మన్ తిరునగర్ భార్గవ్ మాతృమూర్తి మల్లీశ్వరమ్మ మృతి చెందారు. బుధవారం తెల్లవారు జామున ఆమె చనిపోయినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. స్థానిక నేతల ద్వారా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ యువనేత నల్లమోతు సిద్దార్థ హుటాహుటిన షాబునగర్ కాలనీలోని భార్గవ్ నివాసానికి చేరుకున్నారు. తిరునగర్ భార్గవ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మల్లీశ్వరమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు. సిద్దార్థ వెంట యెడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, మగ్దూమ్ పాషా, పెద్ది శ్రీనివాస్ గౌడ్, షోయబ్ తదితరులు ఉన్నారు.

# జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు




చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః బాల్యంలోనే పిల్లలకు క్రీడల పట్ల ఆసక్తి ఉండటం చేత మానసికంగా, శారీరకంగా ఉల్లాసంగా ఉంటూ పోటీ తత్వం ఏర్పడి భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉంటారని కృష్ణవేణి పాఠశాల కరస్పాండెంట్ గుత్త కవిత–గోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ పరిధి తంగడపల్లి ముస్కు మధుసుధన్ రెడ్డి స్టేడియంలో స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 69వ మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ క్రీడాపోటిలల్లో కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు పాల్గొని జిల్లా స్థాయి క్రీడాపోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. 17 సం॥రాల విభాగంలో కబ్బడ్డీ లో జీ సాక్షి చరణ్య, బి దాత్రి, నిఖిల్, చరణ్ తేజ, శశాంక్, అభిలాష్, వాలీబాల్ లో రాజ శేఖర్, వరుణ్, 14 సం॥రాల విభాగం కబ్బడ్డీ లో ప్రదీప్, ప్రేమ్ కుమార్, శివమణీ, దుర్గ ప్రసాద్, వర్షిత్, అక్షిత వాలీబాల్ లో మోక్షిత్, గోపిచంద్, ప్రణయ్ కుమార్, మండల స్థాయి పోటీలల్లో ప్రతిభ చూపి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వి రమేష్, పిఈటి ఎస్ లింగస్వామి, వి అనీల్, అధ్యపక బృందం పాల్గోన్నారు.

# ఎంపిటిసి, జడ్‌పిటిసి తుది ఓటర్ల జాబితా విడుదల



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని 7 ఎంపిటిసిలు,1 జడ్‌పిటిసి స్థానానికి తుది ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్స్ జాబితాను బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపిడివో సోమసుందర్‌రెడ్డి కార్యాలయ అధికారులు, సిబ్బంది కలసి విడుదల చేశారు.

**అడవిదేవులపల్లి :** మండలంలో ఐదు ఎంపిటిసి, ఒక జడ్పీటీసీ స్థానాలకు



సంబంధించి తుది ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల తుది జాబితాను బుధవారం ఎంపిడివో కార్యాలయం నందు ఎంపిడివో మాతంగి రమేష్ కార్యాలయ అధికారులతో కలసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంపిడివో రమేష్ మాట్లాడుతూ మండలంలో పురుష ఓటర్లు 7340 మంది, స్త్రీలు 7334 మంది ఉండగా మొత్తం 14764 మంది ఓటర్లు ఉన్నారన్నారు. 26 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**మునగాల :** మునగాల మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాల



యంలో బుధవారం ఎంపీటీసీ, జడ్పిటిసి తుది ఓటరు జాబితా ప్రచురించామని ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల కోసం ఎంపీటీసీ, జడ్పిటిసి పోలింగ్ స్టేషన్లను తుది జాబితా ఎంపీడీవో కార్యాలయంలో ప్రచురించామన్నారు. మండలంలో మొత్తం ఓటరు జాబితా(36394) ఇందులో స్త్రీ ఓటరు జాబితా(18699) పురుషులు (17695) ఓటరు ఉన్నారని. అలాగే ఎంపీటీసీ స్థానాలు(13) జడ్పిటిసి స్థానం (1) తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి నరేష్, పిఆర్ఏ ఈ వసంత, ఏపీవో, శైలజ, సిబ్బంది పాల్గొన్నారు.

**తుర్కపల్లి :** జడ్పిటిసి, ఎంపీటీసీల ఎలక్షన్లో 2025కు సంబంధించి తుర్కపల్లి



మండలంలోని ఎన్నికల నిర్వహణకై ఫైనల్ ఓటర్ జాబితాను ఎంపీడీవో లెంకల గీతారెడ్డి బుధవారం విడుదల చేశారు. మండల పరిషత్ కార్యాలయం నందు ఆమె మాట్లాడుతూ 55 పోలింగ్ స్టేషన్లో 27,977 ఓటర్లు ఉన్నారని, అందులో పురుషులు 13,846,మహిళలు 14,131 మంది ఉన్నారని, తుర్కపల్లి మండలంలోని 33 గ్రామపంచాయతీల్లో కూడా ఫైనల్ ఓటర్ లిస్ట్ విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ దంతూరి వెంకటేశ్వర్లు, సూపరిండెంట్ జె. వినోద్ రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు జహంగీర్, సంతోష్, కార్యాలయ సిబ్బంది ఇమ్రాన్, ప్రసన్న పాల్గొన్నారు.

**మునుగోడు :** తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ




ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బుదవారం తుది ఓటర్ జాబితా పోలింగ్ స్టేషన్ వివరాలను విడుదల చేసినట్లు మండల అభివృద్ధి అధికారి గంగుల యుగంధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో నోటీస్ బోర్డులో ప్రచురించినామని పేర్కొన్నారు. మండలంలో మొత్తం 13 ఎంపీటీసీ స్థానాలకు గాను 69 పోలింగ్ స్టేషన్ వివరాలు గ్రామాల వారీగా ఖరారు చేసి తుది జాబితా విడుదల చేశామన్నారు. మండలంలో ఎంపిటిసి ల వారిగా 500 ఓటర్ల పోలింగ్ స్టేషన్ లు 30,500 నుంచి 700 వరకు 39 పోలింగ్ స్టేషన్ల మొత్తం 69 పోలింగ్ స్టేషన్లలో మొత్తం తుది ఓటర్ల మహిళలు పురుషులు సంఖ్య, మొత్తం పోలింగ్ స్టేషన్ వివరాలు అందుబాటులో ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ జూనియర్ అసిస్టెంట్‌లు మల్లికార్జున రెడ్డి, రంజిత్ కుమార్, టైపిస్ట్ యాదగిరి, పంచాయతీ కార్యదర్శులు లింగస్వామి భరత్ ఎంసిఓ శరత్ పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో యూరియా కేంద్రాలు

## గ్రామాల వద్ద యూరియా బస్తాలు

## ఏడిఏ శాంతి నిర్మల



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : గ్రామాల వద్దనే రైతులకు యూరియా కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏడిఏ శాంతి నిర్మల అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం వీరారెడ్డి పల్లి గ్రామంలోని రైతు వేదికలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో యూరియా విక్రయ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గంధమల్ల, వీరారెడ్డిపల్లి రెండు సెక్టార్ల రైతులకు యూరియా ఇబ్బందులు లేకుండా యూరియా విక్రయ కేంద్రాన్ని ప్రారంభించినట్లు రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తుర్కపల్లి పిఏసిఎస్ కు దూరంగా ఉన్న గ్రామ రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వీరారెడ్డిపల్లిలో విక్రయ కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామంలో 220 యూరియా బస్తాలను అందుబాటులో ఉంచినట్లు ప్రతిరోజు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రెండు ఎకరాలకు ఒక్క బస్తా చొప్పున పంపిణీ చేస్తామని,రైతులు ఇబ్బందులకు గురికా వద్దని, రైతులకు సరిపడే యూరియా అందజేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని శ్రీ ఉమా, పిఏసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, ఏఈఓ తిరుమలరావు, పిఏసిఎస్ సీఈవో నారా రమేష్, బోరెడ్డి జనార్ధన్, రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఇంగ్లీష్ డిక్షనరీల పంపిణీ

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని పొనుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఇవగ్లీష్ ఉపాధ్యాయుడు కట్ట శ్రీను తల్లి ఆగ్నేషమ్మ వర్ధంతి సందర్భంగా రూ.12 వేల విలువగల ఇంగ్లీష్ డిక్షనరీలను పాఠశాల హెచ్ఎం నర్సకుమారి చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మైనం ప్రభాకర్, నిమ్మల శ్రీనివాస్, పంతంగి శ్రీనివాస్, దొంతగాని నాగేష్, దొంతగాని నాగేష్, ముత్తినేని కోటేశ్వరరావు, రాంప్రసాద్, కోటేశ్వరరావు, మణికుమారి,కొండా జ్యోతి, అరుణశ్రీ, సుజాత పాల్గొన్నారు.

# దేశభక్తిని రగిలించేది తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం

## – సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః దేశ భక్తిని రగిలించేది తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంక టేశ్వర్లు, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జిల్లా రైతు సంఘం కార్యదర్శి కంబాల శ్రీనివాస్, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన సిపిఐ పట్టణ కౌన్సిల్ సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 14న సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా పట్టణంలో ర్యాలీ, అమరులకు నివాళులు అర్పించనున్నామని తెలిపారు. సాయుధ పోరాట యోధుల త్యాగాలను, దేశభక్తిని, పోరాటాన్ని గౌరవించడం తెలుసుకోవడం యువత బాధ్యత అన్నారు. దోపిడి, దురాహంకార, అసమానత్వాన్ని రూపుమాపేందుకు సాయుధ పోరాట యోధుల ప్రాణాల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ఉద్యమించాలని కోరారు. ప్రతి ఒక్కరు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో నాయకులు సోమగాని కృష్ణ, జడ వెంకన్న, దొంతగాని సత్యనారాయణ, ఇందిరాల వెంకటేశ్వర్లు, యల్లావుల రమేష్, జడ శ్రీనివాస్, యల్లావుల ఉమా, చెన్నగాని సైదులు, చక్రాల స్టాలిన్, చక్రాల వెంకన్న, గుండా రమేష్, కృష్ణారెడ్డి, స్వామి, ప్రసాద్,మల్లయ్య, రమణ పాల్గొన్నారు.

# పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన విజయలక్ష్మి






నార్కెట్‌పల్లి, మేజర్‌న్యూస్ ః యల్లారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ సమావేశాలను రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల శ్రద్ధ ఆసక్తి చూపించాలని, విద్యార్థులు విషయ పరిజ్ఞానాల్లో మెరుగుపరచాలని సూచించారు. విద్యార్థులకు ముఖ్యంగా దారాళంగా చదవడం, రాయడం నేర్పించాలన్నారు. అనంతరం పాఠశాల ఆవరణను పరిసరాలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. పదవ తరగతి విద్యార్థుల వద్దకు వెళ్ళి మంచి ఉత్తీర్ణత సాధించడానికి మెలుకువులను చెప్పారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ గత సంవత్సరంలాగా ఈ సంవత్సరం కూడా పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని తను స్వయంగా పరిశీలించి నిర్వాహకులకు నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందించాలని సూచనలు చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. డిఈఓ మాట్లాడుతూ మండలంలోనే ఈ పాఠశాల విద్యార్థి మండల ప్రథమ స్థానం సాధించడం గొప్ప విషయమన్నారు. దానిని ఈ సారి కూడా నిలబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఎన్ఓ వెంకటేశం, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు హిమజ, డి రాములు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# చాకలి ఐలమ్మ వర్ధంతి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతిని బుధవారం రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రజక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి మైసయ్య మాట్లాడుతూ తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు కూసంపెల్లి యాకయ్య, ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి యాకయ్య, ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి లక్ష్మయ్య, సహాయ కార్యదర్శి కూసంపల్లి సోమనర్సయ్య, గౌరవ సలహాదారులు బొడ్డుపల్లి వెంకన్న, ప్రచార కార్యదర్శి బొడ్డుపల్లి సతీష్, సభ్యులు యాకయ్య పక్కిర్, ఉపేందర్, వెంకన్న, కూసంపల్లి అంజమ్మ, బొడ్డుపల్లి రాములమ్మ, ఉపేంద్ర, మంగమ్మ పాల్గొన్నారు.



**చండూర్ :** మండల కేంద్రంలోని స్థానిక మరియానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిం చారు. పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ కల్పన ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిస్టర్ కల్పన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ఘనతను విద్యార్థిని విద్యార్థులకు వివరించడం జరిగింది. తెలం గాణలో భూస్వామ్య వ్యవస్థ వెట్టిచాకిరి వంటి అన్యాయాలపై రైతులు లేచి తిరగబడ్డ సమయంలో చాకలి ఐలమ్మ ఒక గొప్ప సంకేతంగా మార్చుకొని ఆమె తన ఇంటిని ఉద్యమ కేంద్రంగా మార్చుకొని భూమికోసం రైతులతో కలిసి పోరాటం జరిపారు. గుత్పల సంఘం ఆంధ్ర మహాసభ నాయకత్వంలో ఎర్రజెండా పట్టి దొరల దురా చారాలు ఎదిరించడంలో ఆమె ధైర్య సాహసాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ కల్పన, ఉపాధ్యాయ బృందం, ప్రియమైన చిన్నారులు పాల్గొన్నారు.

**రాజపేట :** చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు రాజపేట మండల కేంద్రంలో గాంధీ



చౌరస్తాలో మండల రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంఘం రాష్ట్ర నాయకుడు సట్టు తిరుమలేష్ ఆధ్వర్యంలో ఎస్సై అనిల్ కుమార్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం, భూమికోసం భుక్తి కోసం పెత్తందార్ల విధానాలకు విరోచిత పోరాటం చేసిన ఘనత చాకలి ఐలమ్మ దన్నారు. ఐలమ్మ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, ఐరేని నవీన్,సాధన బోయిన శంకర్, వీరేశం, ఎర్రగోకుల జస్వంత్, గౌటే లక్ష్మణ్, కేదారిగౌడ్, బీరయ్య, సిపిఐ లింగం, రాధమ్మ, ఐరేని పరశురాం, సంగం కుమార్,వరిమడ్ల కనకయ్య, లక్ష్మీనారాయణ, భాస్కర్, స్వామి, సాయి, వంశీ,బిక్షపతి, మహేష్, ప్రశాంత్, కిషోర్, శ్రీను పాల్గొన్నారు.

**మర్రిగూడ :** తెలంగాణ వీరనారి తెలంగాణ సాధన పోరాట యోధురాలు చాకలి



ఐలమ్మ 40వ వర్ధంతి మండల కేంద్రంలోని ఐలమ్మ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మర్రిగూడ మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య, మాజీ సర్పంచ్ మాస నీలిమ చంద్రశేఖర్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొలుకులపల్లి యాదయ్య, నల్ల యాదయ్య గౌడ్, మాల్ మార్కెట్ మాజీ చైర్మన్ పాల్వాయి అనిల్ రెడ్డి, పగడాల యాదయ్య, పందుల రాములు గౌడ్, ఎలిమినేటి సత్తిరెడ్డి, షర్ఫుద్దీన్ , పగడాల రఘు, ఏర్పుల శ్రీశైలం, పంతంగి సుధాకర్, చెరుకు శ్రీరామ్ గౌడ్, గ్యార యాదయ్య, పగడాల అంజి, వెంకటంపేట శేఖర్, ఉప్పల యాదయ్య, సిలివేరు శ్రీనివాస్, రమేష్, శంకర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



**మిర్యాలగూడ టౌన్ :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ సేవలు రాష్ట్ర ప్రజలకు స్ఫూర్తిదాయకం, చిరస్మరణీయమని బీఆర్ఎస్ యువనేత నల్లమోతు సిద్దార్థ తెలిపారు. చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా హనుమాన్ పేటలోని ఐలమ్మ విగ్రహానికి టీఎస్ ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహా రెడ్డి, రజక సంఘం సభ్యులతో కలిసి పూలమాల లు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నల్లమోతూ సిద్దార్థ మాట్లాడారు. తెలంగాణ ప్రజల విముక్తి కోసం భూస్వాములకు, పెత్తందారులకు, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి నిరంతరం ప్రజాసేవకు అంకిత మైన వీరనారి ఐలమ్మ సేవలు మరువలేనివని అన్నారు. ఐలమ్మ స్ఫూర్తితో ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం పోరాడిన వీరనారి, ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని చెప్పారు.సామాజిక ఆధునిక పరిణామానికి ఆమె నాంది పలికారని అన్నారు. చాకలి కులవృత్తినే నమ్ముకొని జీవనం కొనసాగించారని అన్నారు. విస్నూర్‌లో దేశ్ముఖ్, రజాకార్ల అరాచకాలపై ఎదురుతిరిగిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. 'ఈ భూమి నాది.. పండించిన పంట నాది…తీసుకెళ్లడానికి దొరెవ్వడు… నా ప్రాణం పోయాకే ఈ పంట, భూమిని మీరు దక్కించుకోగలరు' అని మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ అని అన్నారు. మొక్కవోని సంకల్పంతో రోకలి బండ చేతబూని తనపై దాడికి యత్నించిన దుండగులను తరిమికొట్టిన ధైర్యశాలి ఐలమ్మ అన్నారు. ఆమె ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని సిద్దార్థ పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఇలియాజ్, నల్లగంతుల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

**సిపిఎం ఆధ్వర్యంలో**



చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం మిర్యాలగూడ టౌన్ సిపిఎం కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు భూస్వాములకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ విరోచితంగా పోరాటాలు నిర్వహించిందని వీరవనిత మహిళగా నిలిచిందన్నారు. ఆమె చూపిన ఉద్యమ మార్గదర్శిని నేడు కార్యకర్తలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, చౌగాని సీతారాములు, వన్ టౌన్ టూ టౌన్ కార్యదర్శులు డా. మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు నాయకులు తిరుపతి రామ్మూర్తి, దేశిరాం నాయక్, కోడిరెక్క మల్లయ్య, గోవర్ధన, అరుణ, చౌగాని వెంకన్న, పాపిరెడ్డి, నాగేశ్వర రావు, రామారావు, మణెమ్మ, మున్నీ, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

**చండూర్ :** తెలంగాణ తల్లి వీర నారి సాయిధ రైతాంగ పోరాట యోధురాలు,



సబ్బండ వర్గాల మేల్కొల్పు గాత్రం-చాకలి ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగింపుగా 10 సెప్టెంబర్ బుధవారం చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా చండూరు మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం దగ్గర చాకలి ఐలమ్మ సంఘం. ఫౌండర్ చైర్మన్ రచయిత ఐదారి కలం నాగిళ్ళ శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది భూమి భుక్తి వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటం చేసినటువంటి వీరనారి చాకలి ఐలమ్మ త్యాగం మహోన్నతమైందని ఈ దేశ భూసంస్కరణలు తీసుకురావడంలో స్ఫూర్తిగా నిలిచినటువంటి చాకలి ఐలమ్మ నేటికి, రేపటికి ముందు తరాలకు స్ఫూర్తిగా నిలిచిందని. తెలంగాణ రాష్ట్ర రాజధాని ట్యాంక్ బండ్ పై 100 అడుగుల చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చెయాలి అని డిమాండ్ చేశారు. గత 2006 నుండి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు నడుస్తున్నటువంటి సంఘం చాకలి ఐలమ్మ సంఘం చాకలి ఐల్లమ్మ పేరు యూనివర్సిటీకి పెట్టాలని కోరినటువంటి మొట్టమొదటి సంఘం అని చాకలి ఐలమ్మ జయంతులు వర్ధింతలు నిర్వహించాలని కోరడంలో ముందంజలో ఉందని ఈ రెండు నెరవేరాయని ఇంకా ఎన్నో డిమాండ్లతో కూడి ఉన్న చాకలి ఐలమ్మ సంఘం ఆమె స్ఫూర్తితో ముందుకెళ్లి నెరవేర్చే పదంలో ముందుకెళ్తామని తెలిపారు. అదేవిధంగా చాకలి ఐలమ్మ పేరుతో అవార్డులో పురస్కారాలు సంఘం గతంలోనే మొదలుపెట్టిందని రేపటి తరాలకు ప్రభుత్వం తరఫున అవార్డులు పురస్కారాలు ఉండాలని అన్నారు. అదేవిధంగా చిత్రపటానికి పూలమాలలు వేసి మాడెలయా గుడి చైర్మన్ భూతరాజు దాశరథ ప్రారంభించగా ఈ కార్యక్రమానికి చండూర్ డిగ్రీ కాలేజ్ ప్రిన్స్ వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, నలపరాజు సతీష్, ఐతరాజు మల్లేష్, బూతురాజు పాండు, సంగెపు మల్లేష్, శ్రీశైలం నిరంజన్ నరేష్, రమేష్, శేఖర్, కారంగు గిరి తదితరులు పాల్గొన్నారు.

**వలిగొండ :** భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన




తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాయని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా వద్ద రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కుంభం పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాలకు స్ఫూర్తినిచ్చిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియడారు. ఆమె పోరాటాలు,చరిత్ర ప్రతి గడపకూ చేరాలన్నారు. దుక్కి దున్నే వాడిదే భూమి అనే నినాదంతో భూస్వాములకు,రజాకార్ల అఘాయిత్యాలకు, ఆగడాలకు ఎదురు నిలిచిందన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమం, మహిళా అభ్యున్నతికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, మాజీ ఎంపీపీ నూతి రమేష్, రాజు, వలిగొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య భీమా నాయక్, మాజీ వైస్ ఎంపీపీ కుంభం వెంకటపాపిరెడ్డి నాయకులు గరిసె రవి ఉలిపే మల్లేశం పలుసం సతీష్ ఐటిపాముల రవీంద్ర బోళ్ల శ్రీనివాస్ చిలుగురి సత్తిరెడ్డి జక్క జంగారెడ్డి ఉద్దగిరి భాస్కర్ కాసుల వెంకన్న కొండూరు సాయి పాలకుర్ల వెంకటేశం రజక సంఘం సభ్యులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**చిట్యాల :** తెలంగాణ లో తొలి భూ పోరాటానికి నాంది పలికి, అణగారిన వర్గాల



ఆత్మ గౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీక గా నిలిచిన చాకలి ఐలమ్మ పోరాట పటిమను మరువలేమని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు అన్నారు.చిట్యాల మండల కేంద్రంలోని మహనీయుల విగ్రహాల సెంటర్ లో బుధవారం నాడు సిపిఎం,రజక వృత్తిదారుల సంఘాల ఆధ్వర్యంలో వేర్వేరుగా జరిగిన ఐలమ్మ వర్ధంతి సభలకు వారు హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.నాడు జరిగిన మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నేడు కొంతమంది మతోన్మాదులు మతం రంగు పూయడాన్ని వ్యతిరేకించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల నాయకులు ఐతరాజు నర్సింహా, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, శీలా రాజయ్య, గుడిసె లక్ష్మి నారాయణ,జిట్ట స్వామి, మాదరగోని వెంకన్న,రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు యాదయ్య, అక్కెనపల్లి నాగయ్య,రుద్రారపు పెద్దులు,పాలమాకుల అర్జున్, బాతరాజు గోపాల్, నలపరాజు శేఖర్, రాములు, మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు పార్వతమ్మ, సత్తెమ్మ, కెవిపియస్ జిల్లా కమిటీ సభ్యులు బొడ్డు బాబురావు, గాదె ఎల్లేష్, చిర్రబొయిన గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్య
11-09-2025 గురువారం

# జిల్లా స్థాయి క్రీడా పోటీలకు గ్రీన్ గ్రోవ్ పాఠశాల విద్యార్థులు



చౌటుప్పల్, మేజర్ న్యూస్ : స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పట్టణ పరిధి తంగడపల్లి ముస్కు మధుసుధన్ రెడ్డి స్టేడియంలో 69వ మండల స్థాయి క్రీడా పోటీలు మంగళవారం నిర్వహించారు. ఈ క్రీడాపోటిలల్లో గ్రీన్ గ్రోవ్ పాఠశాల విద్యార్థులు పాల్గోని జిల్లా స్థాయి క్రీడాపోటీలకు ఎంపికయ్యారు. జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులు సీనయర్ కబ్బడీ విభాగంలో బి నిఖిల్, కె సాత్విక్, వాలీబాల్ విభాగంలో టి.హర్షిత్ రెడ్డి, కె.జయచంద్ర ఎంపికయ్యారు. జూనియర్ కబ్బడీ విభాగంలో ఎ.సాత్విక్, ఎన్.నిరూప్‌లు జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహకులు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ బండీ వీణ–అనిల్ కుమార్ రెడ్డి, డైరక్టర్ ఎస్ లక్ష్మి లు అభినందించారు. క్రీడలకు ప్రోత్సహించిన పిఈటి సందీప్‌ను అభినందించారు. కార్యక్రమంలో అధ్యపక బృందం, విద్యార్థులు పాల్గోన్నారు.

# యువజన కాంగ్రేస్ ఓట్ చోరీ ప్రచారం

## – యువజన కాంగ్రేస్ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక గౌడ్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : పట్టణ కేంద్రంలోని 34వ బూత్‌లో రాహుల్ గాంధీకి మద్దతుగా యువజన కాంగ్రేస్ ఓట్ చోరీ ఇంటింటి ప్రచారం యువజన కాంగ్రేస్ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. భాజపా అన్యాయాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమానికి జవహార్ బాల్ మంచ్ రాష్ట్ర కో–ఆర్డినేటర్ పాల్గోని మాట్లాడుతూ.. భాజపా చేస్తున్న అన్యాయాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నారి బాలరాజు పసుల రాజు, చెర్క కాశమ్మ, వీరమల్ల విజయ, పసుల భిక్షపతి, పగిళ్ళ అంజయ్య, తూర్పటి లక్ష్మి, గుండాల సునిత, పగిళ్ళ హైమావతి తదితరులు పాల్గోన్నారు.

# కేఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల యూజీ 2 సెమిస్టర్ ఫలితాల విడుదల

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని బాలాజీ నగర్ లో ఉన్న కేఆర్ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల రెగ్యులర్ యూజీ సెమిస్టర్–2 ఫలితాలు బుధవా రం మహాత్మా గాంధీ యూనివ ర్సిటీ పరీక్షల నియంత్రణ అధికా రి డాక్టర్ ఉపేందర్ రెడ్డి, కళాశా ల ప్రిన్సిపల్ డాక్టర్ హదస రాణి లు సంయుక్తంగా విడుద ల చేశారు. ఈ యూజీ సెమిస్టర్ 2 ఫలి తాల్లో కళాశాల విద్యార్థులు బీఎస్సీ లో 60 శాతం, బీకాం కంప్యూటర్స్ లో 58.34 శాతం, బిఏ లో 57.5 శాతం ఉత్తీర్ణత సాధించారని వారు తెలిపారు. అలాగే మొదటి సెమిస్టర్ బ్యాక్ లాగ్ పరీక్ష లో బీఎస్సీ లో 95.65 శాతం, బీకాం కంప్యూ టర్స్ లో 84 శాతం, బిఏ లో 85 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల పరీక్షల విభా గం నియంత్రణ అధికారి డాక్టర్ బి సైదిరెడ్డి, కెమిస్ట్రీ అధ్యా పకు డు నాగిరెడ్డి తదితర అధ్యా పక బృందం పాల్గొన్నారు.

# కోదాడలో ఈనెల 16న సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ

## హాజరుకానున్న మంత్రి ఉత్తమ్, ఎంపీ, ఎమ్మెల్యే,సీపీఐ నేతలు



కోదాడ, మేజర్‌న్యూస్ : సిపిఐ మాజీ జాతీయ కార్యదర్శి మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ ను ఈనెల 16న కోదాడలో కాశీనాథం నందు నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం కోదాడ సిపిఐ పార్టీ కార్యాలయం జరిగిన కోదాడ నియోజకవర్గం పరిధి జిల్లా కార్యవర్గ సభ్యుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ సంస్మరణ సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాల ఉత్తంకుమార్ రెడ్డి ఎంపీ రఘువీర్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నేతలు నారాయణ,పల్లా వెంకట్ రెడ్డి, సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్న చంద్రశేఖర్, సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పాల్గొంటారని ఆయన తెలిపారు. సభకు పార్టీ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యల దారిలో వచ్చిన విజయంతో చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మండవ వెంకటేశ్వర్లు, బద్దం కృష్ణారెడ్డి, ఎస్ కె లత్తు, హనుమంతరావు సాయి బెల్లి తదితరులు పాల్గొన్నారు.

# వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : భూమికోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ అనిరాష్ట్రరోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు అన్నారు.తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బుధవారం నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్లో గలక్యాంపుకార్యాలయం(ఇందిరా భవన్)లో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.భూమికోసం, భుక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటాలను ఈ సందర్భంగా మంత్రి కొనియాడారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు భత్తల లక్ష్మారెడ్డి, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు ఇబ్రహీం,శ్రీనివాస్ రెడ్డి,వంగాల అనిల్ రెడ్డి,ప్రతీక్ ఫౌండేషన్ సీఈవో ఎం వి గోన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వివక్ష లేని సమాజం కోసం

సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా పుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే పుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిష్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ్' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్ బేబీస్. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్సిటీలో జెండర్ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం.

సరైన గైడెన్స్ ఇస్తే...

మహిళలు ఓ వ్యక్తిత్వంతో పెరగాలి. చదువుకోవాలి. స్వతంత్రంగా బతికే హక్కు ఉంది అని నమ్మాలి. నీ శరీరంపై నీకు హక్కు ఉండాలి. తనలో ఉన్న శక్తిని గుర్తించాలి. నేను ఆడపిల్లను అనే భావనను పక్కన పెట్టాలి.

# గ్రామాలలో బాల్యవివాహాలను అరికట్టాలి

## - రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్

### - రత్తిపల్లిలో బాలల పరిరక్షణ కమిటీ సభ్యుల సమావేశం



మునుగోడు, మేజర్‌న్యూస్ : గ్రామాలలో బాల్య వివాహాలను అరికట్టాలనీ రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్ కోరారు.బుదవారం మండలంలోని రత్తిపల్లి గ్రామంలో మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు సమగ్ర బాలల పరిరక్షణ పథకం కమిటీ సభ్యుల సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహాలు జరిపించాలని కోరారు. చిన్న వయసులో వివాహాలు జరిపిస్తే వచ్చే అనర్థాల గురించి ప్రజలకు వివరించారు. బాలికల సంరక్షణలో తల్లి పాత్ర కీలకమని, ప్రతిరోజు మంచి చెడులపై అవగాహన కల్పించాలని సూచించారు. బాలికలపై జరుగుతున్న వేధింపులకు ఫోక్సో చట్టం ద్వారా శిక్షలు విధించబడతాయని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిపిఎస్ అవగాహన కర్త రాము, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి, సూపర్వైజర్ నాగమణి, అంగన్వాడి టీచర్ మంగమ్మ, ఆశ వర్కర్ లింగమ్మ, వివోఏ సుజాత, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



నల్గొండ, మేజర్‌న్యూస్ : చాకలి ఐలమ్మ వీరనారి 40 వర్ధంతి సందర్భంగా బుధవారం నల్లగొండ పట్టణ కేంద్రంలో సాగర్ రోడ్‌లో గల విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉప అధ్యక్షులు మిర్యాల యాదగిరి బీసీ సంక్షేమ సంఘం జిల్లా గౌరవ సలహాదారుడు ఎక్స్ మార్కెట్ చైర్మన్ చీర పంకజ్ యాదవ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణలు మాట్లాడుతూ ఆనాడు చాకలి. ఐలమ్మ భూమి కోసం గుత్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటం చేసిన గొప్ప యోధురాలు ఆమె ఆనాడు విష్ణుర్ దొరకు వ్యతిరేకంగా పోరాటం చేసి తన భూమిని మీదికి వచ్చి వశం చేసుకోవడానికి వచ్చినటువంటి వారి మీద పోరాటం చేసి తన భూమిని కాపాడుకుంటూ బడుగు బలహీన వర్గాల స్ఫూర్తినిచ్చిన గొప్ప యోధురాలు ఆమె తెలంగాణ రాష్ట్రంలో శిరస్థాయిలో నిలిచిపోయిన గొప్ప మహిళ తెలంగాణలో చాకలి ఐలమ్మ లాంటి ఎంతోమంది స్ఫూర్తిదాయకంగా తీసుకొని ముందుకు పోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం కోశాధికారి జేరిపోతుల రమేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బక్కతట్ల వెంకన్న యాదవ్, బీసీ సంక్షేమ సంఘం నల్లగొండ పట్టణ అధ్యక్షులు పుట్ట వెంకన్న గౌడ్, జిల్లా కార్యదర్శి వల్ల కీర్తి, పగిళ్లకృష్ణ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### పత్తిలో ఎర్రనల్లి పై

# సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు సాధించవచ్చు

### వ్యవసాయ శాఖ ఏడిఏ బి.వేణుగోపాల్



మునుగోడు, మేజర్‌న్యూస్ : పత్తిలో ఎర్రనల్లిపై సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు సాధించవచ్చునీ వ్యవసాయ శాఖ ఏడిఏ బి.వేణుగోపాల్ రైతులకు సూచించారు. బుదవారం ఆయన పత్తిలో ఎర్రనల్లి దాడిపై ఒక ప్రకటనలో రైతులకు తగు సలహాలు సూచనలు ఇచ్చారు.తక్కువ తేమ, అధిక ఉష్ణోగ్రతలు 30-35 వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పుడు ఎక్కువగా ఉంటుందన్నారు. వర్షం లేకుండా పొడి వాతావరణం కొనసాగితే ఇవి చాలా వేగంగా పెరుగుతాయనీ తెలిపారు. అధిక నైట్రోజన్ ఎరువులు వేసిన పొలాల్లో ఎర్ర నల్లి సంఖ్య మరింతగా పెరుగుతుందన్నారు. ఇవి ప్రధానంగా ఆకుల దిగువ భాగంలో గుంపులుగా ఉండి రసం పీలుస్తాయన్నారు. పురుగులు ఎర్రటి రంగులో కనిపిస్తాయనీ తెలిపారు.మొత్తం జీవచక్రం కేవలం 7%-%10 రోజుల్లో పూర్తవుతుందనీ, అందువల్ల అనుకూల పరిస్థితుల్లో ఎర్ర నల్లి వేగంగా విస్తరిస్తుందన్నారు.దీని ప్రభావం వల్ల ఆకులు మొదట పసుపు తరువాత గోధుమ రంగులోకి మారి చివరికి ఎండిపోతాయన్నారు. ఫలితంగా పత్తి మొక్కల పెరుగుదల తగ్గి, కాయల పరిమాణం, దిగుబడి తగ్గుతుంది. ఎర్ర నల్లిని నియంత్రించడానికి ఏవైనా రెండు ఎంపిక చేసుకొని, వారం రోజుల విరామంలో మారుస్తూ స్ప్రే చేయాలన్నారు.

# వంట సరుకులు అందజేత



చిట్యాల, మేజర్‌న్యూస్ : మహారాష్ట్ర పాండురంగాపురం నుండి విజయవాడ కనకదుర్గ ఆలయం వరకు వెయ్యి కిలోమీటర్ల పాదయాత్ర చేస్తున్న శ్రీ శ్రీ శంకరనందా అన్నపూర్ణ ఆశ్రమం పాదయాత్ర బృందం బుధవారం చిట్యాలకు చేరుకొన్న సందర్భంగా వారికీ బీజేపీ సీనియర్ నాయకులు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ వంట సరుకులను అందజేశారు. సనాతన ధర్మం కోసం, ధర్మ రక్షణ కోసం పాదయాత్ర చేస్తున్న పాదయాత్ర బృందాన్ని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్, ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్, కందాటి చంద్రా రెడ్డి. విష్ణు, పాదయాత్ర బృందం సభ్యులు విన్ను సహాబ్. శ్రీరామ్. పూతబాయ్. సత్య భామ భాయ్ పాల్గొన్నారు.

# సమాజానికి ఉపాధ్యాయులు మార్గదర్శకులు

### టీచర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కుంభం

వలిగొండ, మేజర్‌న్యూస్ : సమాజానికి నిజమైన దిక్సూచి, మార్గదర్శకులు ఉపాధ్యాయులేనని వారిని సముచితంగా గౌరవించుకోవడం మనందరి కర్తవ్యమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రం




లోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిన మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యతోవికాసం సిద్ధిస్తుందని, అది ఉపాధ్యాయుల ద్వారానే అందుతుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు ఎంఈఓ సుంకోజు భాస్కరాచారి ఎంపీడీవో జలంధర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి లింగస్వామి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం అందరికి న్యాయం




చౌటుప్పల్, మేజర్ న్యూస్ ః పట్టణ కేంద్రంలోని సివిల్ జడ్జీ కోర్టులో జాతియ లోక్ అదాలత్ చెక్ బౌన్స్ పరిష్కర లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జీ మహతి వైష్ణవి న్యాయవాదులతో, చౌటుప్పల్, నారాయణపురం, పోచంపల్లి, చౌటుప్పల్ ట్రాఫిక్ పోలీస్ సిబ్బందితో సమావేశం నిర్వహించి కోర్టు ప్రాంగణంలో కేసుల పరిష్కరానకి లోక్ అదాలత్ బెంచీ సెప్టెంబర్ 13 వరకు ప్రతిరోజు నిర్వహించుచున్నాట్లు తెలుపుతూ దానికి సంబందించిన సూచనలు చేస్తు, తగు చర్యలు తీసుకోవాలని పోలీస్‌లకు సూచించారు. రాజీ చేసుకోదగిన అన్ని క్రిమనల్ కేసులు చెక్ బౌన్స్ కేసులు, ట్రాఫిక్ చలాన కేసులు , డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, అన్ని రకాల సివిల్ కేసులు కోర్టు వరకు రాకుండా ఉన్న బ్యాంకు, చిట్ ఫండ్, టెలిఫోన్ సంస్థల బాకీ వివాదాలు, ప్రీ లిటిగేషన్, కేసులుగా పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించుకొవచ్చని తెలిపారు. లోక్ అదాలత్ చేత సత్వర పరిష్కరంతో అప్పిలు లేని తీర్పును పోంది సమయాన్ని , డబ్బును ఆదా చేసుకోవచ్చని అన్నారు. సమావేశంలో ట్రాఫిక్ సిఐ విజయ్ మోహన్, సిఐ మన్మథ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాల్యం వెంకట చలపతి, పోలీస్ సిబ్బంది, న్యావాదులు పాల్గోన్నారు.

# స్పందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి !

### దేవేందర్ కుటుంబాన్ని ఆదుకుంటానని హామీ..!

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన గొట్టిముక్కుల దేవేందర్ కుటుంబానికి ఆర్థిక చేయూతను అందిస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇటీవల అనారోగ్యానికి గురై మెదడుకు సంబంధించిన ఆపరేషన్ చేసుకొని ఇంటికే పరిమితమైన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే పై విధంగా స్పందించారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అంటే దేవేందర్ కు అభిమానం. ఎంపీ ఎలక్షన్ నుండి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వెంబటే ఆయన గెలుపు కోసం కష్టపడ్డారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి వెళ్లినప్పుడు ఆయనతో పాటే వెళ్లిపోయారు. బై ఎలక్షన్ సమయంలో మర్రిగూడ పోలింగ్ జరుగుతున్నప్పుడు పోలీసులు జరిపిన లాటి చార్జీల్లో తీవ్రంగా గాయపడ్డ వ్యక్తుల్లో గొట్టిముక్కుల దేవేందర్ ఒకరు. ఆపరేషన్ చేసుకున్న తర్వాత ఆర్థిక పరిస్థితి బాగోలేదన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఫోన్ ద్వారా పరామర్శించారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి ఆర్థికంగా ఆదుకుంటానని దేవేందర్ కు హామీ ఇచ్చినట్లు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ తెలిపారు. అనంతరం రాందాస్ శ్రీనివాస్ మాట్లాడుతూ తాను నమ్ముకున్న కార్యకర్తలకు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎప్పుడూ అండగా ఉంటారని ఈ సందర్భంగా తెలిపారు.

# ఉస్మానియా యూనివర్సిటీలో సీటు సాధించిన వందన



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : సోమవారం విడుదలైన పీజీ ఎంట్రెన్స్ పరీక్ష ఫలితాలలో మండలంలోని లెంకలపల్లి గ్రామానికి చెందిన, ఎన్జీ కళాశాల విద్యార్థి గుండెపూరి వందన భౌతిక శాస్త్ర విభాగంలో 31వ ర్యాంకుతో రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన వందనను, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, పలువురు అభినందించారు. పీజీ ప్రవేశ పరీక్షలో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన తమ కూతురు వందన పట్ల తల్లిదండ్రులు గుండెపూరి శంకర్,అలివేలు సంతోషం వ్యక్తం చేశారు.